## నిధుల కోసం ఎంపీ రంజిత్‌రెడ్డికి వినతి

శంకర్‌పల్లి, జనవరి 25 : గోపులారం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ పి. శ్రీనివాస్ గురువారం నగరంలో ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసి కోరారు. గ్రామంలో బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చేశామని, ఎంపీ నిధుల నుంచి కొన్ని నిధులు విడుదల చేస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## కూతురితో అసభ్య ప్రవర్తన.. తండ్రికి జీవిత ఖైదు

పెద్దఅంబర్‌పేట, జనవరి 25: కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన తండ్రికి జీవిత ఖైదు పడింది. ఈ మేరకు ఎల్బీనగర్ 9వ ఏడీజే కమ్ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆనంద్‌గౌడ్ వివాహమై భార్య, మైనర్ (కూతురు), కొడుకు ఉన్నారు. ఆనంద్ తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులను కొట్టేవాడు. 22-10-2022న ఇంట్లో భార్య, కొడుకు లేని సమయంలో సొంత కూతురితో అసభ్యంగా ప్రవర్తించాడు. మరుసటి రోజూ అలాగే ప్రవర్తించడంతో బాలిక తన తల్లితో చెప్పడంతో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసి, దర్యాప్తు అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు. గురువారం కేసు విచారణ సందర్భంగా ఆనంద్‌కు జీవితఖైదు శిక్షతోపాటు రూ.25 వేలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. బాధితురాలికి ప్రభుత్వం తరపున రూ.12 లక్షలు పరిహారం వస్తుందని తెలిపింది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మొయినాబాద్, జనవరి 25 : మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ రత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామ అభివృద్ధే తమ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



చేవెళ్లటౌన్: ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో సాయిరామ్ తదితరులు


అబ్దుల్లాపూర్‌మెట్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ రవీందర్‌దత్తు

# ఓటుతోనే ప్రజాస్వామ్యం మనుగడ

◆ ర్యాలీలో అధికారులు ప్రజాప్రతినిధులు ◆ ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం ◆ ర్యాలీ, ప్రతిజ్ఞలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


షాద్‌నగర్‌టౌన్ : ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ పార్థసారథి, కమిషనర్ వెంకన్న, అధికారులు

ఇబ్రహీంపట్నం, జనవరి 25 : ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలో సాగర్‌రహదారిపై పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు విద్యార్థులు, యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం**

చేవెళ్లటౌన్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదని చేవెళ్ల ఆర్డీవో సాయిరామ్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వయోజనులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, రాజేందర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రాఖేశ్, ఆర్ఐ పవన్ కళ్యాణ్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ పాండు, జూనియర్ అసిస్టెంట్ మహేందర్, నర్సింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓటు నమోదు చేసుకోవాలి**

కడ్తాల్ : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ముంతాజ్ అన్నారు. కడ్తాల్, తలకొండపల్లి మండల కేంద్రాలతోపాటు పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో ఓటు హక్కును గుర్తు చేసేలా విద్యార్థులచే తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.

**షాద్‌నగర్‌టౌన్ :** షాద్‌నగర్ మినీ స్టేడియం నుంచి పట్టణ ముఖ్యకూడలి వరకు అధికారులు ర్యాలీ నిర్వహించారు. పట్టణ ముఖ్యకూడలి వద్ద వివిధ మండలాల తహసీల్దార్లు విజయ్‌కుమార్, నిజాం, అయ్యప్ప, జానకి, మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న, ఆర్ఐ సలీం, విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సామ రవీందర్‌రెడ్డి, అధికారులతో కలిసి మానవహారంగా ఏర్పడిన అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు.

**యాచారం :** తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, ఉప తహసీల్దార్ కీర్తి సాగర్, ఆర్ఐ రామకృష్ణ, ఏపీవో లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. నాయకులు, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌దత్తు, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు భిక్షపతి, నిజాముద్దీన్, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు

**తుర్కయంజాల్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంరూరల్ :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సక్రమంగా వినియోగించాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.

**మంచాల :** మండల కేంద్రంలో తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, యువకులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాలా విలువైనదని మండల తహసీల్దార్ లలిత అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఫారుక్‌హుస్సేన్, ఎస్ఐ బలరాంనాయక్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో అనంతరెడ్డి, విద్యార్థులు



ఆమనగల్లు : ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఓటు ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ లలిత, ఎస్ఐ బలరాం, ఎంపీడీవో ఫారూఖ్‌హుస్సేన్, అధికారులు


యాచారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది తదితరులు

## పేదలకు సేవ చేయడమే ట్రస్టు లక్ష్యం


ఇంటిని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, జనవరి 25 : పేదలందరికీ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలోని కాన్గుబావి తండాకి చెందిన కొర్ర రవినాయక్ నిరుపేద. తనకు గూడులేదని రవి మూడు నెలల క్రితం జడ్పీటీసీ వద్ద ప్రస్తావించగా.. రాధాకృష్ణ ట్రస్టు తరుపున ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. రాధాకృష్ణ ట్రస్టుతోపాటు ఉప సర్పంచ్ శారద సహకారంతో ఇటీవలే ఇల్లు నిర్మాణం పూర్తయ్యింది. గురువారం ఉప సర్పంచ్, తండా వాసులతో కలిసి జడ్పీటీసీ నూతన గృహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ హంశ్యామోత్యానాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పాండు, నాయకులు చందర్, రాజు, రవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయం


మొయినాబాద్, జనవరి 25 : గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని సర్పంచ్ బండ్లగూడం సంధ్య అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. గ్రామంలో అజీజ్‌నగర్‌గేట్ నుంచి వంద మీటర్ల వరకు దాతల సాయంతో సీసీ రోడ్డు, దాతల సహకారంతో గ్రామ పంచాయతీ నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ప్రోత్సాహం

మంచాల, జనవరి 25: మంచాల మండలం వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26న వారికి బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి తగిన ప్రోత్సాహం ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఝాన్సీతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఎన్నికల హామీలను అమలు చేయాలి

◆ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


నర్సప్పగూడలో బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నందిగామ, జనవరి 25 : ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. నర్సప్పగూడ, చేగూరు, వెంకమ్మగూడ, బండోనిగూడ, బుగ్గోనిగూడ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమావేశమై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ప్రజల తరపున నిలబడి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందు అశోక్, జట్ట కుమార్, ఎంపీటీసీ కళమ్మ, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, నాయకులు వీరేందర్‌గౌడ్, బండి రాజు, జంగిలి కుమార్, సుదర్శన్‌గౌడ్, శ్రవణ్ పట్వారి, నర్సింహ, యాదగిరిగౌడ్, మల్లేశ్, శేఖర్, సిద్దుయాదవ్, ఆంజనేయులు, భాస్కర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, శేఖర్, పెబ్బె శేఖర్, రవి, విజయ్, దేవప్ప, శ్రీను పాల్గొన్నారు.


## యువత సేవాభావాన్ని అలవర్చుకోవాలి


మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ గౌతంకుమార్

మొయినాబాద్, జనవరి 25 : యువత సేవాభావాన్ని అలవర్చుకోవాలని తహసీల్దార్ గౌతంకుమార్ అన్నారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన గుమ్మళ్ల సీతారాంరెడ్డి కూతురు క్రితాన్యారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని మహిళలకు 320 కుట్టు మిషన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామ యువకుడు సీతారాంరెడ్డి రూ. లక్షలు ఖర్చు పెట్టి మహిళల జీవనోపాధి కోసం కుట్టు మిషన్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, వార్డు సభ్యులు గుమ్మళ్ల విక్రంరెడ్డి, కొంగరి నారాయణరెడ్డి, నాయకులు ప్రశాంత్‌గౌడ్, వినాయకరెడ్డి, మధుసూదన్‌గౌడ్, బొర్ర జగన్, దుర్గం అంజయ్యయాదవ్, సందీప్, శంభు, శివకుమార్, పి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

◆ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఇంద్రానగర్ గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 25 : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పిస్తామన్నారు. సకల జనులకు ఆహారాన్ని అందించేవి గ్రామీణ ప్రాంతాలనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా గ్రామాల ప్రగతిపై దృష్టిసారించాలని, నిత్యం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్‌బీ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హైవేపై రోడ్డు రోలర్‌లో మంటలు



అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద విజయవాడ జాతీయ రహదారిపై ఓ రోడ్డు రోలర్ దగ్ధమైంది. హైవే విస్తరణ పనులు చేపడుతున్న ఓ రోడ్డు రోలర్‌తో సాయంత్రం వరకు పనులు జరిపి.. రోడ్డుపై నిలిపేశారు. గురువారం రాత్రి అకస్మాత్తుగా అందులో నుంచి మంటలు చెలరేగాయి. ఫైరింజిన్ సాయంతో మంటలను ఆర్పివేశారు. ఆ మార్గంలో విస్తరణ పనులు జరుగుతుండటంతో ఎలాంటి వాహనాలు వెళ్లడంలేదు.

– పెద్దఅంబర్‌పేట, జనవరి 25

## పేలుడు పదార్థాలు స్వాధీనం

యాచారం, జనవరి 25: అనుమతులు లేకుండా బ్లాస్టింగ్‌లకు పాల్పడుతున్న స్థావరంపై పోలీసులు గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. సీఐ సైదయ్య కథనం ప్రకారం.. మండలంలోని అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కన్నయ్యచారి అనే వ్యక్తి పొలంలో కొంతమంది అక్రమ బ్లాస్టింగ్‌లకు ప్పాడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు స్థావరంపై దాడులు నిర్వహించారు. డేరంగుల మల్లేశ్, సత్యనారాయణ, వరికుప్పల పెద్దయ్యల వద్ద నుంచి 41జిలటం స్టిక్స్, 30డిటోనేటర్స్, 1కంప్రేషన్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.

## అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

కడ్తాల్, జనవరి 25 : అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు రాజకీయాలకతీతంగా సహకరించాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేసిన రూ.6 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ హంశ్యామోత్యానాయక్‌తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జడ్పీ, మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మధుసూదనాచారి, ఉప సర్పంచ్ శారద, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, వార్డు సభ్యులు శ్రీనూనాయక్, జగన్‌నాయక్, భీమన్, చందర్, పాండు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఏఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఏఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు దేవరాజ్ వేణుమాధవ్ ప్రారంభించారు. వంద మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంజీవని బ్లడ్ బ్యాంక్, కళాశాల హెచ్‌వోడీ జమాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకులు మృతి

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 25 : తల్లీకొడుకులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఘటన గురువారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన రావుల భాను (20) అతడి తల్లి రావుల పార్వతమ్మ (46)లు యాచారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలోని తమ కూతురు ఇంటికి గురువారం సాయంత్రం 6 గంటలకు బయలుదేరారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని వైట్‌గోల్డ్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లీకొడుకులు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శోకసంద్రంలో దండుమైలారం గ్రామంలో తల్లీకొడుకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో మృతుల కుటుంబ సభ్యుల రోదనలు ఇతరులను కంటతడి పెట్టించాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్, జనవరి 25: కర్ణాటక రాష్ట్రంలోని గాణగాపూర్ దత్తాత్రేయ స్వామిని గురువారం ఎమ్మెల్యే యాదయ్య దర్శించుకున్నారు. దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పోలీస్ రాంరెడ్డి, చిట్టెం మల్లారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ఫౌండేషన్ కృషి


విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కడ్తాల్, జనవరి 25 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ అన్ని విధాలా సహకరిస్తుందని ఫౌండేషన్ సభ్యులు రఘు, లింగం అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ తరపున స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలను అందజేశారు. డిజిటల్ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు స్కాన్ అండ్ లర్న్ పాఠ్య పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. పాఠాలను వీడియో రూపంలో బోధిస్తే విద్యార్థులకు మరింత సులభంగా అర్థమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ రవి, నాయకులు రమేశ్‌గౌడ్, నర్సింహాగౌడ్, యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.